TIMES OF VARTHA (17-01-24)_times of varha main (13-2).qxd 1/17/2024 6:17 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | బుధవారం, 17 - జనవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 193 | పేజీలు 06 | వెల : 6/-


## తమ్మినేనికి తీవ్ర అస్వస్థత



### గుండె, కిడ్నీ, ఊపిరితిత్తుల సమస్యతో ఇబ్బంది

### హైదరాబాదుకు తరలింపు.. గచ్చిబౌలి ఏఐజీలో చికిత్స

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. హైదరాబాద్ గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఐసీయూలో ఉన్నారు. నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందిస్తున్నారు. గత కొంతకాలంగా ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధితో ఇబ్బంది పడుతున్న తమ్మినేని సోమవారం మధ్యాహ్నం నుంచి ఆయాస పడుతుండటంతో కుటుంబ సభ్యులు ఖమ్మంలోని ఆరోగ్య హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. ప్రాథమిక వైద్యం అందించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాదు తీసుకెళ్లాల్సిందిగా సూచించారు. మంగళవారం గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి తమ్మినేనిని తరలించారు. అక్కడ ఆయనకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నారు. తమ్మినేని వీరభద్రం అస్వస్థతకు గురైన విషయం తెలిసి సీపీఐ (ఎం) శ్రేణులతో పాటు వివిధ పార్టీల నేతలు ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. తమ్మినేనిని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులతో పాటు

మిగతా 3లో..

# తెలంగాణకు గుర్తింపు

### దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం రేవంత్ బృందం

### అంతర్జాతీయ కంపెనీల సీఈఓలతో భేటీ

### 'ఇన్వెస్ట్ ఇన్ తెలంగాణ' పేరుతో పెట్టుబడుల ఆకర్షణ

### హైదరాబాద్‌లో 4వ పారిశ్రామిక విప్లవ కేంద్రం ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ లో తెలంగాణకు అరుదైన అవకాశం దక్కింది. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోనే బృందానికి తొలి రోజే మంచి స్పందన లభించింది. ప్రపంచ ఆర్థిక సదస్సు ఆధ్వర్యం లో సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ (సి4ఐఆర్)కేంద్రాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించేందుకు ఒ ప్పందం కుదిరింది. బయో ఏషియా -2024 సదస్సులో భాగం గా ఫిబ్రవరి 28న ఈ సెంటర్ ప్రారంభం కానుంది. తద్వారా సిఎంరేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఆరోగ్య సంరక్షణను మెరుగుపరిచే (స్టేట్ హెల్త్ టెక్ ల్యాండ్ స్కేప్) సాంకేతిక ఆధారిత కార్యక్రమం రూపుదిద్దుకోనుంది. స్విట్జర్లాండ్ లోని దావోస్ లో వరల్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సు లో వరల్ ఎకనామిక్ ఫోరమ్ ప్రెసిడెంట్ బోర్గే బ్రెండే ప్రతినిధి బృందంతో సిఎం రేవంత్ రెడ్డి బృందం చర్చలు జరిపింది. అనంతరం సి4ఐఆర్ హైదరాబాద్ లో ప్రారంభించడంపై సంయుక్తంగా ఈ ప్రకటన చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో టెక్నాలజీ కలయిక తో అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో



వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ తెలంగాణకు వి శిష్ట సహకారం అందించింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ విశాల దృక్పథం, నిర్దే శించుకున్న లక్ష్యాలన్నీ తెలంగాణ ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా ఉన్నాయని, అందుకే రెండిం టి మధ్య అద్భుత మైన సమన్వయం కుదిరిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జీవన విధానాలు, జీవ న నాణ్యత ప్రమాణాలు మెరుగుపరిస్తే ప్రజల జీవితాలు బాగుపడుతాయనే ఆలోచనల సారూప్యతకు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ప్రపంచ స్థాయిలో పని చేస్తుంటే.. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని 4 కోట్ల మంది ప్రజల పై దృష్టి కేంద్రీకరిస్తోందన్నారు. ఇరువురి భాగస్వామ్యంతో ప్రజల ఆరోగ్యం, సాంకేతికత, మంచి జీవితం అందించాలనే లక్ష్యాలను వేగంగా అందుకోవచ్చని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ స్థాయిలో ఆరోగ్య సంరక్షణ విధానాలను సరికొత్తగా పునర్నిర్మించే ఆలోచనలుఉన్నాయని.. చిన్న పట్టణాలు, గ్రామాలకు ఈ సేవలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. దావోస్ పర్యటనలో ఉన్న మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ హెల్త్ టెక్ హబ్‌గా తెలంగాణను ప్రపంచ గమ్యస్థానంగా మార్చటంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టిందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు కూడా ఈ సేవలను అందించే సంకల్పంతో పని చేస్తుందని పేర్కొన్నారు. హెల్త్ టెక్, లైఫ్ సైన్సెస్ భవిష్యత్తుకు నాయకత్వం వహించేందుకు సరిపడేన్ని అవకాశాలెన్నో భారతదేశానికి ఉన్నాయని, అందులో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందని వరల్ ఎకనమిక్ ఫోరమ్ సెంటర్ ఫర్ హెల్త్ అండ్ హెల్త్‌కేర్ హెడ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ డాక్టర్ శ్యామ్ బిషెన్ అన్నారు. ప్రపంచంలోనే మొదటి ఆరోగ్య సంరక్షణ కేంద్రంగా సి4ఐఆర్ ఏర్పాటుతో తెలంగాణ మరింత కీలకంగా మారనుందన్నారు. ప్రభుత్వ రంగంతో పాటు స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ మధ్య సమన్వయ సహకారం కుదర్చటంతో పాటు ఆరోగ్య సంరక్షణ (హెల్త్ కేర్) విభాగంలో ఉద్యోగాల కల్పనకు మద్దతుగా నిలుస్తుందని చెప్పారు. ఫోరమ్ అత్యంత ప్రాధాన్యంగా ఎంచుకున్న డిజిటల్ హెల్త్‌కేర్ ట్రాన్స్ఫర్మేషన్ ల క్ష్యం నెరవేరుతుందనే విశ్వాసముంచారు. దీంతో రోగులకు మెరుగైన సేవలు అందించడం, అందరికీ అందుబాటులో ఉండే ఆరోగ్య సంరక్షణలో సాంకేతిక విధానాలకు చొరవ చూపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో ఈ కేంద్రం ప్రారంభమవుతుంది. ప్రపంచ వ్యాప్తంగా వరల్ ఎకనమిక్ ఫోరమ్ ప్రభావాన్ని మరింత పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలను అందజేస్తుందని అని డాక్టర్ శ్యామ్ బిషెన్ హర్షం వ్యక్తం చేశా రు. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ సి4ఐఆర్ నెట్‌వర్క్ అయిదు ఖండాలలో విస్తరించింది. సి4ఐఆర్ తెలంగాణ సెంటర్.. ప్రపంచంలో 19వది.

మిగతా 3లో..

## యాత్ర లక్ష్యం ప్రజలందరికీ న్యాయం చేకూర్చడమే

### చిన్న రాష్ట్రమైనా నాగాలాండ్ ప్రజలు ఇతరులతో సమానులే

### భారత్ జోడో న్యాయ్ యాత్రలో రాహుల్ స్పష్టీకరణ

**కోహిమా :** నాగాలాండ్ ప్రజలు 'చిన్న రాష్ట్రం' నుంచి వచ్చినా దేశంలోని ఇతరులతో సమానమే అనే భావనలో ఉండాలని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ మంగళవారం స్పష్టం చేశారు. తన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో భాగంగా నాగాలాండ్ రాజధాని కోహిమా నడిబొడ్డున ఒక ర్యాలీలో రాహుల్ ప్రసంగిస్తూ, యాత్ర లక్షం 'ప్రజలకు న్యాయం చేకూర్చడం' అని, 'రాజకీయాలు, సమాజం, ఆర్థిక వ్యవస్థలను అందరికీ సమానం చేయడం, ప్రతిఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావడం' అని చెప్పారు. రాహుల్ గాంధీ కోహిమా వార్ సెమెటరీని సందర్శించి, రెండవ ప్రపంచ యుద్ధంలో విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు. 'మీది చిన్న రాష్ట్రమైనా పట్టించుకోవలసిన అగత్యం లేదు. దేశంలోని ఇతర ప్రజలతో మీరు సమానులేనని భావించాలి. అది 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' ధ్యేయం' అని ఆయన చెప్పారు. 'ప్రజలక న్యాయం చేకూర్చడం, రాజకీయాలు, సమాజం, ఆర్థిక వ్యవస్థలను మరింత సమానంగా తీర్చిదిద్దడం, ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావడం ప్రధాన ఉద్దేశం' అని రాహుల్ వివరించారు.



ఆదివారం (14న) మణిపూర్‌లో 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'కు ఉపక్రమించిన రాహుల్ సోమవారం సాయంత్రం నాగాలాండ్ చేరుకున్నారు. హైస్కూల్ జంక్షన్‌లో మరొక ర్యాలీలో రాహుల్ ప్రసంగిస్తూ, 'విభిన్న సంస్కృతులు, మతాలు, భాషలను సంఘటితపరచడం' ధ్యేయంగా కాంగ్రెస్ ఇంతకు ముందు దక్షిణ భారత్ నుంచి కాశ్మీర్ వరకు 'భారత్ జోడో యాత్ర' నిర్వహించిందని తెలియజేశారు. ఈ పర్యాయం ఈశాన్యం నుంచి మరొక యాత్ర చేపట్టాలని పార్టీ నిశ్చయించిందని, ఎందుకంటే ఈ ప్రాంతం 'భారత్ యోచనకు ఎంతో కీలకమైనది' అని ఆయన పేర్కొన్నారు. యాత్ర రాష్ట్ర రాజధాని మీదుగా సాగగా మహిళలు, పిల్లలతో సహా వందలాది మంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' 100 లోక్‌సభ నియోజకవర్గాలు, 6713 కిలో మీటర్ల మేర సాగి ముంబయిలో ముగియవలసి ఉంది.

## పండుగకు వెళ్తూ తిరిగిరాని లోకాలకు





6లో..

### నల్లగొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### పండగ పూట ఇద్దరు యువకులు మృతి చెందడంతో కుర్మపల్లిలో అలుముకున్న విషాదఛాయలు

### వృద్ధాప్యంలో తమకు తోడుగా ఉంటాడనుకున్న కొడుకు విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతం

# రామ్‌లల్లా విగ్రహం ఖరారు

### మైసూరు శిల్పి అరుణ్ యోగిరాజ్ చెక్కిన శిల్పం ఎంపిక

### అయోధ్యలో ప్రారంభమైన క్రతువులు

### 150 దేశాల నుంచి తరలి వస్తున్న భక్తులు

**అయోధ్య :** అయోధ్యలో ఈ నెల 22న ప్రతిష్ఠించనున్న రామ్‌లల్లా విగ్రహం ఖరారయినట్లు రామజన్మభూమి తీర్థ ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ సోమవారం చెప్పారు. అయోధ్యలో ప్రతిష్ఠకు కర్నాటక లోని మైసూరు శిల్పి అరుణ్ యోగిరాజ్ తయారు చేసిన ప్రతిమను ఎంపిక చేసినట్లు తెలిపారు. నల్లరాయితో దీనిని మలిచారని, 150200 కిలోల బరువుంటుందని చెప్పారు. మొత్తం ముగ్గురు వేర్వేరు శిల్పులు మలిచిన మూడు విగ్రహాలను సిద్ధం చేయగా, యోగిరాజ్ చెక్కిన ప్రతిమను ఎంపిక చేసినట్లు చంపత్‌రాయ్ వెల్లడించారు. అయిదేళ్ల వయసున్న బాలరాముడు నిలబడి ఉన్నరూపంలో ఈ విగ్రహం ఉంటుందని తెలిపారు. కాగా గత 70 ఏళ్లుగా భక్తులు పూజిస్తున్న ప్రస్తుత



రామ్‌లల్లా విగ్రహాన్ని కూడా కొత్త ఆలయంలోని గర్భగుడిలో ఉంచుతామని తెలిపారు.


# ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి, బల్మూరు వెంకట్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసింది. అభ్యర్థులను ఖరారు చేయడంలో అనేక అంశాలను పరిగణనలోకి తీసుకున్న కాంగ్రెస్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు బల్మూరు వెంకట్ పేర్లను ఎంపిక చేసినట్టు తెలిసింది. ఈ విషయంలో మహేష్‌కుమార్‌గౌడ్ అసహనానికి గురైనట్టు తెలిసింది. ఎమ్మెల్యే కోటాల్లో ఎమ్మెల్సీ ఆశిస్తున్న వారిలో టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, మాజీ మంత్రి జి. చిన్నారెడ్డి, షబ్బీర్ అలీ, అంజన్‌కుమార్‌యాదవ్, ఫిరోజ్‌ఖాన్ తదితరులు ఉన్నారు. గురువారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం ఎమ్మెల్సీ అభ్యర్థులను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.

### గవర్నర్ కోటాలో కోదండరాం, అమేర్ అలీఖాన్

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులను కాంగ్రెస్ ఖరారు చేసింది.



అందులో టీజేపీ అధ్యక్షులు కోదండరాం, సియాసత్ న్యూస్ ఎడిటర్ అమేర్ అలీఖాన్ ఉన్నట్టు తెలిసింది. ఎమ్మెల్యే కోటా, గవర్నర్ కోటాలోని అభ్యర్థుల పేర్లను బుధవారం ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
17-01-2024
2

## కామ్రేడ్ బిల్ల బాగులుకు విప్లవ జోహార్లు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు, అమరుడు కామ్రేడ్ బిల్ల బాగులు 2వ వర్ధంతి సందర్భంగా శ్రామిక భవన్, కోటగల్లీలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ మాట్లాడుతూ కామ్రేడ్ బిల్ల బాగులు నందిపేట మండలంలోని ఐలాపూర్ గ్రామం పేద మధ్యతరగతి కుటుంబంలో జన్మించాడన్నారు. 10వ తరగతి వరకు చదివి బీడీ వర్కర్ గా పనిచేస్తున్న సమయంలో యూనియన్ లో చేరి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎదిగాడన్నారు. సుదీర్ఘకాలం యూనియన్ లో క్రియాశీలంగా పనిచేస్తూ 2002లో అనారోగ్యంతో మరణించాడన్నారు. కామ్రేడ్ బిల్ల బాగులు మినీ సిగరెట్ల వ్యతిరేక ఉద్యమం, తప్పుడు బాల కార్మికుల రిపోర్టుకు వ్యతిరేకంగా, బీడీ కట్టమీద పుర్రె బొమ్మలకు వ్యతిరేకంగా, ఆకు, తంబాకు, ఉత్పత్తి పెంపుదలకు, పని దినాల పెంపుదలకు, పీఎఫ్ అమలు కోసం యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమాల్లో క్రియాశీలక పాత్ర పోషించాడన్నారు. దోపిడీ పీడనలేని శ్రామికరాజ్యం రావాలని, జీవితాంతం పోరాడిన కామ్రేడ్ బిల్ల బాగులు ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నరేందర్, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి. రాజేశ్వర్, ఎం. వెంకన్న, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బి. మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి డి. కిషన్, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు పి. సాయరెడ్డి, బి. మురళి, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. గణేష్, యూనియన్ నాయకులు జీ. గంగాధర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



మధిర నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతి సమీక్ష లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయ్యాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం మధిరలోని క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో మధిర నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో వివిధ శాఖలచే పురోగతిలో ఉన్న పనుల పూర్తికి చర్యలు వేగం చేయాలన్నారు. మధిర మునిసిపల్ పరిధిలో టెండర్ ప్రక్రియ పూర్తయి, పురోగతిలో ఉన్న పనుల పూర్తిపై దృష్టి పెట్టాలన్నారు. వీధి వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ట్రాఫిక్ లేకుండా ఉండే రహదారిపై వారికి వ్యాపారం చేసుకునేలా అవకాశం కల్పించాలన్నారు. ట్యా%శీ%క్ బండ్ పై రోడ్డు వెడల్పుకు చర్యలు తీసుకోవాలని అదేశించ్చారు. అంబారిపేట చెరువులో గణేష్ నిమజ్జనానికి బదులు ప్రత్యామ్నాయ చెరువును గుర్తించాలన్నారు. వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్లు, భవనాల శాఖచే చేపట్టాల్సిన నూతన పనులు, బిటి రోడ్ల అభివృద్ధి పై ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. విద్యార్థులు లేక మూతబడిన పాఠశాలల భవనాలను, నియోజకవర్గంలో మంజూరు అయి, ఇతర ప్రదేశాల్లో నడుస్తున్న రెసిడెన్షియల్ పాఠశాలలకు కేటాయించాలన్నారు. నియోజకవర్గంలో 3 ఎస్సి , 4 బిసి, ఒక మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉండగా, స్వంత భవనాలు లేని వాటికి స్థల కేటాయింపు అయినచోట భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాన్నారు. కట్టలేరు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జాలిముడి పనులు అసంపూర్తిగానే అప్పగించారని, మిగులు పనులు పూర్తి చేయించాలని అన్నారు. జాలిముడి ప్రాజెక్ట్ రెండో దశ పనులకు సర్వే ప్రక్రియ చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. జాలిముడి కుడి, ఎడమ కాల్వల ఆధునికీకరణ చేయాలన్నారు. స్నానాల లక్ష్మీపురం దేవాలయాన్ని అభివృద్ధి పర్చలన్నారు. నదికి ఇరువైపులా స్నానఘట్టాలు ఏర్పాటు చేయాలన్నారు. మధిర పెద్ద చెరువు, జమలాపురం, ఇంద్రాయ చెరువు బండ్లను అభివృద్ధి చేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలో 131 గ్రామ పంచాయతీలు ఉన్నట్లు, ఇంకనూ స్వంత భవనాలు లేని పంచాయతీలకు భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. పంచాయతీలకు నూతన భవన నిర్మాణాలు చేపట్టి, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నవాటి జాబితా ఇవ్వాలన్నారు. కనెక్టివిటీ లేని అనుబంధ గ్రామాలకు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతుల నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గ పరిధిలో 245 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, 89 పాఠశాలల్లో మన ఊరు-మన బడి కార్యక్రమంలో అభివృద్ధి పనులు చేపట్టగా, 50 పాఠశాలల్లో పనులు పూర్తికాగా, 14 పాఠశాలల్లో పెయింటింగ్ పనులు పూర్తయి, పునః ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ప్రయివేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, అధికారులు అన్ని పారామీటర్స్ తనిఖీలు చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పనుల పూర్తికి చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన అన్నారు.నిర్మాణం లో ఉన్న పనుల పరిశీలినజి అనంతరం రూ. 34 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణాన్ని క్షేత్ర స్థాయిలో ఉపముఖ్యమంత్రి పరిశీలించారు. ఆసుపత్రి ప్లానును పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. అనంతరం రూ 2.65 కోట్లతో నిర్మించిన మినీ స్టేడియంను సందర్శించి పరిశీలించారు. మిగులు పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్, క్రికెట్ పిచ్, లాంగ్ జంప్ కోర్ట్, అవుట్ డోర్ ఖోఖో కోర్ట్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం ప్రభుత్వ కళాశాల, డిగ్రీ కళాశాల ను పరిశీలించారు. కళాశాల స్థలానికి ప్రహరి గోడ నిర్మాణం చేపట్టాలన్నారు. కళాశాల విద్యార్థులు మినీ స్టేడియంలో క్రీడా ఏర్పాట్లను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఆరోగ్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, జిల్లా పర్యాటక అధికారి సుమన్ చక్రవర్తి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకొస్తాం

ఎస్ టి ఎఫ్ క్యాలెండర్ 2024 ఆవిష్కరణ లో డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క




టైమ్స్ అఫ్ వార్త - మధిర

ఎస్ టి ఎఫ్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ తెలంగాణ 2024 సంవత్సరం క్యాలెండర్ను ప్రజాభవన్లో ఉద్యోగుల ఉపాధ్యాయుల సమక్షంలో డిప్యూటీ చీఫ్ మినిస్టర్ , ఆర్థిక మరియు ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆవిష్కరించారు.రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకొస్తామని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో అన్ని రకాల చర్యలు చేపడతామని అన్నారు. ఈ సందర్భంగా ఎస్టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు, రాష్ట్ర అధ్యక్షులు యూ. పోచయ్య, ఉపాధ్యాయులు, ఉద్యోగులు భట్టి విక్రమార్కను సత్కరించి పుష్పగుచ్చం తో అభినందనలు తెలిపారు. ఎస్ టి ఎఫ్ నాయకులు మాట్లాడుతూ నూతనంగా కొలువు తీరిన కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం విద్య బలోపేతానికి కృషి చేస్తుందని ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టే చర్యలకు ఎస్ టి ఎఫ్ పక్షాన సంపూర్ణంగా సహకరిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన సిపిఎస్ రద్దు 317 జీవో బాధితుల సమస్యల పరిష్కారం, ట్రెజరీల్లో పేరుకుపోయిన ఉద్యోగుల పెండింగ్ బిల్లులు సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్ డిఏ లను విడుదల చేయాలని అశాస్త్రీయంగా పాఠశాలల్లో అమలవుతున్న ఉన్నతి ఎఫ్ ఎల్ ఎన్ విద్యా కార్యక్రమాల్ని ఉపాధ్యాయులతో సమీక్షించి ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఇబ్బందిగా పరిణమించిన కార్యక్రమాలపై పున సమీక్ష నిర్వహించాలని ఎస్.టి.ఎఫ్ నాయకులు భట్టి విక్రమార్క కి వినతిపత్రం అందించారు.

## ఓటరుగా నమోద్కెన ప్రతి ఒక్కరూ మరల ఫారం-18లో తాజాగా దరఖాస్తు చేసుకోవాలి

అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి ఇప్పటికే ఓటరుగా నమోద్కెన ప్రతి ఒక్కరూ మరల ఫారం%--%18లో తాజాగా దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ అదనపు కలెక్టర్ చాంబర్ నుండి ఎలక్టోరల్ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఓటరు నమోదుపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా రూపొందించుటకు గాను 01-11-2020 నాటికి పట్టభద్రుల్కెన అభ్యర్థులు ఓటరుగా నమోదు అయ్యేందుకు ఫారం%--%18లో తాజాగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. తేది.06,ఫిబ్రవరి, 2024 వరకు ఫారం%--%18 ద్వారా దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. 24, ఫిబ్రవరి 2024న డ్రాఫ్ట్ ఎలక్టోరల్ ప్రచురణ ఉంటుందని ఆయన తెలిపారు.

## జనవరి, 31 నాటికి సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

జనవరి,31 నాటికి 2022-23 ఖరీఫ్ సీజన్కు సంబంధించిన సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ పేర్కొన్నారు. గడువులోగా తేదీ.31-01-2024 నాటికి డెలివరి చేయని యెడల అట్టి మిల్లర్లు, వారికి జమానత్ ఉన్న మిల్లర్ల పై అగ్రిమెంట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కమీషనర్ సివిల్ సప్లైయిస్ వారి ఆదేశాల మేరకు మిల్లర్లపై చర్యలుంటాయని ఆయన అన్నారు. డెలివీరీ చేయాల్సిన సిఎంఆర్ రైస్పై రోజువారి లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికనుగుణంగా త్వరిత గతిన గడువులోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని ఆయన తెలిపారు.

## జయశంకర్ విగ్రహ ధ్వంసం దారుణం

**హైదరాబాద్,జనవరి16:** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ధ్వంసం పట్ల బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం చాలా దారుణమైన చర్య అని అన్నారు. ఇది తెలంగాణ ఆత్మగౌరవంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక్క ఆంధ్ర నాయకుడి విగ్రహాన్ని ధ్వంసం చేయలేదని.. తొలగించలేదని దాసోజు శ్రవణ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీగానీ.. కేసీఆర్ ప్రభుత్వం గానీ ఇలాంటి చర్యలకు పాల్పడలేదని తెలిపారు. కానీ ఇప్పుడే ఎందుకు జరుగు తున్నాయని ప్రశ్నించారు. ఇదేనా కొత్త ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పు అని మండిపడ్డారు. జయశంకర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. విగ్రహం ధ్వంసం చేసిన చోటులో మళ్లీ ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం, రాష్ట్ర డీజీపీ, సైబరాబాద్ సీపీ, జీహెచ్ఎంసీ కమిషనర్లను ఆయన కోరారు.

## భార్యను చంపిన కిరాతక భర్త

**రంగారెడ్డి,జనవరి16:** అనుమానం పెనుభూతమైంది. జీవితాంతం తోడుంటానని అగ్ని సాక్షిగా వివాహామాడిన భర్తే ఆమె పాలిట యముడయ్యాడు. భార్య తల నరికి అత్యంత కిరాతకంగా హతమార్చాడు. ఈ విషాదకర సంఘటన జిల్లాలోని అబ్దుల్లాపూర్ మెట్లో మంగళవారం చోటు చేసుకుంది. వినయ్ అనే వ్యక్తి తన భార్య వివాహేతర సంబంధం పెట్టుకుందనే అనుమానంతో తలను నరికి చంపాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వందమంది దివాంగులకు కృత్రిమ పాదాలతో పాటు బూట్లు పంపిణీ



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

రోటరీ క్లబ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన రోటరీ లిమ్ సెంటర్ ద్వారా ఉచితంగా వందమంది దివాంగులకు కృత్రిమ పాదాలతో పాటు బూట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమెరికా టెక్సస్ రాష్ట్రంలో గల ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ సేవ సంస్థ వారు 4లక్షల రూపాయలను ఆర్థిక సహాయం చేశారని తెలిపారు. పందిరి శ్రీనివాసరావు నాయకత్వంలో పదిమంది బృందం అమెరికా నుండి వచ్చి రోటరీ సేవలు కొనియాడారు. వీరితో పాటు దేవకి వాసుదేవరావు జియర్ ట్రస్ట్ సఖియా ముఖ్యఅతిథిలు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ అమెరికాలో స్థిరపడిన మన దేశాన్ని మర్చిపోకుండా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఎన్నారై యూఏ వారిని కొనియాడారు. ఇచ్చిన ప్రతి పాదాన్ని జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. రోటరీ ట్రస్ట్ చైర్మన్ మాజీ గవర్నర్ మల్లాది వాసుదేవ్ రోటరీ సేవలను వివరించారు. ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ సేవ సంస్థ వారు చేసిన సేవలు మరువలేనీవి అన్నారు. అనంతరం వచ్చిన అతిథులందరినీ రోటరీ క్లబ్ సభ్యులందరూ కలిసి సన్మానించి పూల మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు టీ.వెంకటరెడ్డి , ట్రస్ట్ వైస్ చైర్మన్ కాళ్ళ పాపారావు , కార్యదర్శి దొడ్డపనేని సాంబశివరావు , కో ఆర్గనైజర్ పసుమర్తి రంగారావు , పి ముత్తయ్య , ఎం.బిక్షమయ్య , డి. ధర్మారావు , ఐ.రామకృష్ణ , పి నాగేశ్వరరావు , ఎం. రవీంద్ర మరియు రోటరీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## పండగపూట విషాదం

పతంగి ఎగరేస్తూ యువకుడు మృతి

**సంగారెడ్డి,జనవరి16:** జిల్లాలో పండుగ పూట విషాదం చోటు చేసుకుంది. ఝరాసంగం మండలం పొట్ పల్లిలో గాలిపటం ఎగరవేస్తూ కరెంట్ షాక్తో యువకుడు శివకుమార్(22) మృతి చెందాడు. సంక్రాంతి పండుగ సందర్భంగా శివకుమార్ తన ఇంటి వద్ద గాలిపటం ఎగురవేశాడు. అయితే గాలిపటం ఎగురుకుంటూ వెళ్లి విద్యుత్ తీగలకు ఇరుక్కుంది. దీంతో శివకుమార్ గాలిపటాన్ని తీసేందుకు ప్రయత్నిస్తుండగా ఒక్కసారిగా షాక్కు గురయ్యాడు. విద్యుత్ షాక్తో శివ చేతులు, తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబసభ్యులు జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించేలోగా మార్గమధ్యలోనే యువకుడు శివకుమార్ ప్రాణాలు కోల్పోయాడు. పండగ పూట ఎంతో ఉల్లాసంగా ఆడుతున్న తమ కుమారుడు ఇలా విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం జిల్లాలో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా ఉదయం పదకొండు గంటలకు నేలకొండపల్లి మండలంలోని బోదులబండ, నేలకొండపల్లి గ్రామాల్లో, మధ్యాహ్నం పన్నెండు గంటలకు కూసుమంచి మండల కేంద్రంలో, ఒంటిగంటకు తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు, పాతర్లపాడు, జింకలగూడెం గ్రామాల్లో, మధ్యాహ్నం మూడు గంటలకు ఖమ్మం రూరల్ మండలంలోని చింతపల్లి గ్రామంలో, మూడున్నర గంటలకు ఖమ్మం నగరంలోని రాపర్తినగర్ ప్రాంతాల్లో పర్యటిస్తారని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగే పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తారని తెలిపారు. అదేవిధంగా ఇటీవల చనిపోయిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారని పేర్కొన్నారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి తెలిపారు.

TIMES OF VARTHA (17-01-24)_times of varha main (13-2).qxd 1/17/2024 6:17 AM Page 3



# తెలంగాణకు గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)..

హెల్త్‌కేర్ లైఫ్ సైన్సెస్ నేపథ్యంతో ఉన్నమొదటి కేంద్రం హైదరాబాద్‌లోనే ప్రారంభ మవనుంది. ఆసియాలోనే తెలంగాణ ప్రముఖ లైఫ్ సైన్సెస్ హాట్‌స్పాట్ గా పరిగణిస్తారు. దీనికి స్వయం ప్రతిపత్తి ఉం టుంది. ఇది లాభాపేక్ష లేని సంస్థ. ఆరోగ్య సంరక్షణ మరియు లైఫ్ సైన్సెస్ కోసం పాలసీ మరియు పాలనపై నాయకత్వం వహిస్తుంది. తెలంగాణ ప్ర భుత్వం రాష్ట్రంలోని ఇంక్యుబేటర్ల ద్వారా రా బోయే 5 సంవత్సరాలలో 20,000 స్టార్టప్‌లపై ప్ర భావం చూపాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సెంటర్ ఏర్పాటుకు కుదిరిన ఒప్పందం

వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌లో తెలంగాణకు అరుదైన అవకాశం దక్కింది. ప్రపంచ ఆర్థిక సదస్సు ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ (సి4ఐఆర్) హైదరాబాద్‌లో ప్రారంభించేందుకు ఒప్పందం చేసుకున్నారు. బయో ఏషియా -2024 సదస్సులో భాగంగా ఫిబ్రవరి 28న ఈ సెంటర్ ప్రారంభం కానుంది. దీంతో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఆరోగ్య సంరక్షణను మెరుగుపరిచే (స్టేట్ హెల్త్ టెక్ ల్యాండ్ స్కేప్) సాంకేతిక ఆధారిత కార్యక్రమం రూపుదిద్దుకోనుంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వరల్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో వరల్ ఎకనామిక్ ఫోరమ్ ప్రెసిడెంట్ బోర్గే బ్రెండే ప్రతినిధి బృందంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి టీమ్ చర్చలు జరిపింది. అనంతరం సి4ఐఆర్ హైదరాబాద్‌లో ప్రారంభించడం పై సంయుక్తంగా ఈ ప్రకటన చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో టెక్నాలజీ కలయికతో అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో వర ల్డ్ ఎకనామిక్ ఫోరమ్ తెలంగాణకు విశిష్ట సహకారం అందించింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ విశాల దృక్పథం, నిర్దేశించుకున్న లక్ష్యాలన్నీ తెలంగాణ ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా ఉన్నాయని, అందుకే రెండింటి మధ్య అద్భుతమైన సమన్వయం కుదిరిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నా రు. జీవన విధానాలు, జీవన నాణ్యత ప్రమాణాలు మెరుగుపరిస్తే ప్రజల జీవితాలు బాగుపడుతాయనే ఆలోచనల సారూప్యతకు కట్టుబడి ఉన్నట్లు చెప్పా రు. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ప్రపంచ స్థాయిలో పని చేస్తుంటే.. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని 4 కోట్ల మంది ప్రజలపై దృష్టి కేంద్రీకరిస్తోందన్నారు. ఇరువురి భాగస్వామ్యంతో ప్రజల ఆరో గ్యం, సాంకేతికత, మంచి జీవితం అందించాలనే లక్ష్యాలను వేగంగా అందుకోవచ్చుని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ స్థాయిలో ఆరోగ్య సంరక్షణ విధానాలను సరికొత్తగా పునర్నిర్వించే ఆలోచనలు ఉన్నాయని.. చిన్న పట్టణాలు, గ్రామాలకు ఈ సేవలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. దావోస్ పర్యటనలో ఉన్న మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ హెల్త్ టెక్ హబ్‌గా తెలంగాణను ప్రపంచ గమ్యస్థానంగా మార్చటంపై ప్ర భుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టిందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు కూడా ఈ సేవలను అందించే సంకల్పంతో పని చేస్తుందని పేర్కొన్నారు. హెల్త్ టెక్, లైఫ్ సైన్సెస్ భవిష్యత్తుకు నాయకత్వం వహించేందుకు సరిపడేన్ని అవకాశాలెన్నో భారతదేశానికి ఉన్నాయని, అందులో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందని వరల్ ఎకనమిక్ ఫోరమ్ సెంటర్ ఫర్ హెల్త్ అండ్ హెల్త్‌కేర్ హెడ్, ఎగ్జిక్యూటివ్ కమి టీ మెంబర్ డాక్టర్ శ్యామ్ బిషెన్ అన్నారు. ప్రపంచంలోనే మొదటి ఆరోగ్య సంరక్షణ కేంద్రంగా సి4ఐఆర్ ఏర్పాటుతో తెలంగాణ మరింత కీలకం గా మారనుందన్నారు. ప్రభుత్వ రంగంతో పాటు స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ మధ్య సమన్వయ సహకారం కుదర్చటంతోపాటు ఆరోగ్య సంరక్షణ (హెల్త్ కేర్) విభాగంలో ఉ ద్యోగాల కల్పనకు మద్దతుగా నిలుస్తుందని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా వరల్ ఎకనమిక్ ఫోరమ్ ప్రభావాన్ని మరింత పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలను అందజేస్తుందని అని డాక్టర్ శ్యామ్ బిషెన్ హర్షం వ్యక్తం చేశారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ సి4ఐఆర్ నెట్‌వర్క్ అయిదు ఖండాలలో విస్తరించింది. సి4ఐఆర్ తెలంగాణ సెంటర్.. ప్రపంచంలో 19వది.

## పారిశ్రామికవేత్తలతో వరుస సమావేశాలు

సోమవారం దావోస్ చేరుకున్న తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి పలువురు ప్రముఖులతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేం దు కు ప్రయత్నాలు ప్రారంభించారు. సిఎం రేవంత్ రెడ్డితోపాటు ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కూడా ఈ టూర్‌లో ఉ న్నారు. అధికారులు కూడా పర్యటనలో భాగమయ్యారు. అంతా కలిసి ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో సమావేశం కానున్నారు. దావోస్ చేరుకున్న వెంటనే రేవంత్ టీం ఇథియోఫియా డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెమె క్ హసెంటోతో సమావేశమైంది. పారిశ్రామిక అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంచుకున్న రూట్ మ్యాప్ ఆయనతో చర్చించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రెసిడెంట్ బోర్గ్‌బ్రెండే, ఇతర ప్రముఖులతో కూడా భేటీ అయ్యారు. తెలంగాణ ఏర్పడిన కొత్త ప్రభుత్వ ఆలోచనలు పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమైన వాతావరణం సృష్టించడంలో చేపట్టబోయే కార్యక్రమాలు వివరించారు. సిఎం రే వంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుతోపాటు తెలంగాణ ప్రతినిధి బృందం నేషనల్ అసోషియేషన్ ఆఫ్ సాఫ్ట్ వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్ (నాస్కాం) ప్రెసిడెంట్ శ్రీమతి దేబ్జానీ ఘోష్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలో స్కిల్ డెవెలప్‌మెంట్ పై ప్రత్యేక దృష్టి సారించటం, అందుకోసం అనుసరించే భవిష్యత్తు మార్గాలపై చర్చించారు.

# చైనా మాంజాలు వినియోగించవద్దు



## కైట్ ఫెస్టివల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఎన్నో విధాలుగా హానికరమైన చైనా మాంజాలు వినియోగించవద్దని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త ప్రజలను కోరారు. నిజామాబాద్ నగరం లోని సంజీవయ్య కాలనీ ఎల్లమ్మ గుడి వద్ద స్థానిక యువకులతో కలిసి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పతంగులు ఎగరావేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూర్యనారాయణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ వచ్చిందంటేనే చిన్న నాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తాయన్నారు. తోటి స్నేహితులతో కలిసి పతంగులు ఎగిరే వేసే వాడినని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అదే విధమైన ఆనందం ఉందన్నారు. ప్రజలను కోరుకునేది ఒకటే.. దయచేసి ఎవరూ కూడా చైనా మాంజలు వాడకుండా ఉండాలని అన్నారు. ప్రజలంతా ఆనందంగా సంతోషంగా పండుగ ను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొద్దీ సేపు అక్కడి యువతతో పతంగులు ఎగరావేయడంతో అక్కడి ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, నాగోళ్ళ లక్ష్మి నారాయణ, మాస్టర్ శంకర్, గంగోనె రాకేష్, బొట్టు వెంకటేష్, టెంట్ హౌస్ శ్రీనివాస్, మురళి కృష్ణ, ఇల్లేందుల ప్రభాకర్, మహేష్, శివునూరు భాస్కర్, హరీష్ రెడ్డి, పార్టీ నాయకులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో సుమారు 2 లక్షల రూపాయలు చోరీ

పోలీసులు క్లూస్ టీం ద్వారా విచారణ




తుంగతుర్తి జనవరి 16 టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల కేంద్రంలోని వెంపటి రోడ్డులో గల ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని దొంగలు షాపు ముందుగల రెండు సీసీ కెమెరాలు పగలగొట్టి, గడ్డపారతో షటర ను లేపి, లోపలికి ప్రవేశించి, హార్డ్ డిస్క్ ను దొంగలించి షాపులో గల సుమారు రెండు లక్షల రూపాయలు, అదే రోడ్డులో సమీపంలో గల ఒక ఇంటి ముందు బైక్ ఉంచగా దాన్ని కూడా ఎత్తుకొని వెళ్లారు. జరిగిన సంఘటనను ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం యజమాని నిమ్మల వేణు ఫిర్యాదు మేరకు తుంగతుర్తి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ జరిపి రోడ్డు వెంబడి గల సీసీ కెమెరాలను పరిశీలించి, కేసును చేదిస్తామని ఎస్సై ప్రవీణ్ కుమార్, వెంటనే సూర్యాపేట జిల్లా నుండి హుటాహుటిన క్లూస్ టీం నీ పిలిపించి ఫింగర్ ప్రింట్ ద్వారా కేసును చేదిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై రామకోటి, కానిస్టేబుల్ మురారి సైదులు, నరేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద వర్గాలకు వరం లాంటివి తెలంగాణ గురుకులాలు

కరపత్రాలను విడుదల చేసిన టీజీపీఏ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పేద వర్గాల విద్యార్థులకు తెలంగాణ గురుకులాలు వరం లాంటివి అని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పులేటి నరేష్ అన్నారు. మంగళవారం స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో గురుకులాల్లో ఐదో తరగతి ప్రవేశాల కోసం ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు ఐదో తరగతి ప్రవేశాల కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని తెలిపారు. జనవరి 20వ తేదీ వరకు అప్లికేషన్స్ ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు గడువు నిర్ణయించిందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకులాలలో పేద విద్యార్థులు చదువుకునేందుకు గొప్ప అవకాశం అని ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీపీఏ రాష్ట్ర మహిళా కో కన్వీనర్ ఉప్పులేటి గోపిక, తోకల నిరోష, దాసరి రాజనర్సు, సంగి సంతోష్, నెరువట్ల రాజలింగు, సాగే పోచయ్య, మంతెన సదానందం, కొండ సతీష్, మాడుగుల రామన్న, ఉప్పులేటి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణి

ఎన్నారై ఫౌండేషన్ కార్యాలయాన్ని సందర్శించిన

ఎన్నారై వాసవి క్లబ్ ఆఫ్ అమెరికా



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ముగ్గురు దివ్యాంగులకు డిస్ట్రిక్ట్ ఎన్నారై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నారై వాసవి ( ఎన్నారై - వి ఏ ) వారి చేతుల మీదుగా ముగ్గురికి వీల్ చైర్లను పంపిణీ చేశారు. ఎన్నారై ఫౌండేషన్ కార్యాలయాన్ని సందర్శించిన ఎన్నారై వాసవి క్లబ్ ఆఫ్ అమెరికా వారు ఖమ్మంలో ఎన్నారై - వి ఏ వారు రోటరీ క్లబ్ లో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ , అందులో భాగంగా డిఎన్ఎఫ్ కార్యాలయం సందర్శించారు. ఎన్నారై ఫౌండేషన్ చేస్తున్న వివిధ కార్యక్రమాలను అందులోనూ అమెరికా లో తమ సహచర మిత్రులైన ఎన్నారై ఫౌండేన్ వారు చేస్తున్న కార్యక్రమాలను అభినందిస్తూ, వారు చేస్తున్న కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఎన్నారై - వి ఏ సభ్యులతో పాటు ఎన్నారై ఫౌండేషన్ సభ్యులు బయ్యన బాబురావు శ్రీ బోనాల రామకృష్ణ , బండి నాగేశ్వరరావు , పసుమర్తి రంగారావు , వేములపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తిదాయక కార్యక్రమాలతో నేను సైతం పయనం

మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత

క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించిన సంస్థ క్యాలెండర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యాలపై ప్రజలలో అవగాహన కల్పించాలనే లక్ష్యంతో నేనుసైతం స్వచ్ఛంద సేవా సంస్థ స్ఫూర్తిదాయక ప్రయాణం చేస్తుందని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత అన్నారు. నేనుసైతం సంస్థ బాద్యులు రూపొందించిన 2024వ సంవత్సర క్యాలెండర్ ను క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించి ఆమె మాట్లాడారు. భావితరాలకు బతికున్న భూమిని బహుమతిగా ఇవ్వాలనే చైతన్యాన్ని ప్రజల్లో నింపుతూ నేనుసైతం బాద్యులు గత కొన్ని సంవత్సరాలుగా అకుంటిత దీక్షతో ముందుకు సాగుతున్నారని కొనియాడారు. నేనుసైతం సంస్థ నిర్వాహకులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ప్రకృతమ్మకు తమవంతు కొంతైనా సేవ చేయాలని ఆమె పిలుపునిచ్చారు. సంస్థ బాద్యులు గత 16 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న కార్యక్రమాల చిత్రాలతో రూపొందించిన 2024వ సంవత్సర క్యాలెండర్ ఆకర్షణీయంగా, ఆకట్టుకునే విధంగా ఉందన్నారు. నేనుసైతం ఇలాంటి కార్యక్రమాలను మరెన్నో నిర్వహించి దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు షేక్. మహబూబ్ పాషా, బీ.ఆర్.ఎస్. మండల నాయకుడు పల్లా రాంచంద్రారెడ్డి, నేనుసైతం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మహ్మద్ సుభాని, ప్రధాన కార్యదర్శి మహ్మద్ సలీమ పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుకై ఛలో హైదరాబాద్

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సిఐటియు) పిలుపు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కనీస వేతనాల జీవోలను గెజిట్ చేసి, వేతనాలు పెంచాలని జనవరి 19న చలో హైదరాబాద్ ప్రజావాణి లో ఫిర్యాదు చేయడానికి సింగరేణి కాంట్రాక్టు కార్మికులు పెద్ద సంఖ్యలో కదిలి రావాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు పిలుపునివ్వడం జరిగిందని మంగళవారం ఎస్సీకేస్ సి ఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 73 షెడ్యూల్ పరిశ్రమలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి కనీస వేతనాలు జీవోలను విడుదల చేయాలి కానీ తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ఒక్కసారి కూడా కార్మికుల వేతనాలను పెంచలేదని అన్నారు. 2021 జూన్ నెలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఐదు కనీస వేతనాలు జీవోలను విడుదల చేసిన, వాటిని గెజిట్ చేయకుండా కాలయాపన చేసిందని తెలిపారు. జీవోలను గెజిట్ చేయాలని కార్మికులు అనేక పోరాటాలు చేసిన, 18 రోజుల పాటు సమ్మె సైతం చేసిన కేసీఆర్ ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, దాని ఫలితంగా కెసిఆర్ ప్రభుత్వాన్ని కార్మిక వర్గం గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వాని భారీ మెజార్టీతో గద్దెనెక్కించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన వెంటనే కనీస వేతనాల జీవోలను గెజిట్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఇచ్చిన హామీ ప్రకారం సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు జీవో నెంబర్ 22ను గెజిట్ చేసి కార్మికుల వేతనాలు పెంచే విధంగా కృషి చేయాలని హైదరాబాద్ (ప్రగతిభవన్ లో)ప్రజావాణిలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు వ్యక్తిగత దరఖాస్తులు చేసుకోవడానికి కదలి రావాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి కనీస వేతనాల జీవోలను గెజిట్ చేసి కార్మికుల వేతనాలు పెంచాలని, నేనిపక్షంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు మరో పోరాటానికి సైతం సిద్ధమవుతారని తెలిపారు.


# జి సుదర్శన్ పోచంపాడు సాంఘిక సంక్షేమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు

గుంటూరుకారం సినిమాలో విలన్స్ కు మార్క్స్,

లెనిన్ పేర్లు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం : పి.డి.ఎస్.యూ

అసభ్యకర మడత కుర్చీ బూతు పాటను తక్షణమే తొలగించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మహేష్ బాబు కథానాయకుడిగా విడుదల అయిన గుంటూరుకారం సినిమాలో విలన్స్ కు మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టీ వారి పాత్రలను చెడుగా చూపెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. అదేవిధంగా అసభ్యకరంగా రాసిన మడత కుర్చీ బూతు పాటని తక్షణమే సినిమాలో నుంచి తొలగించాలని, సినిమా డైరెక్టర్ త్రివిక్రమ్ కు మతి భ్రమించిందని, ప్రపంచ కమ్యునిస్టు విప్లవకారులు, మార్క్సిస్ట్ మహోపాధ్యాయుల పేర్లను ఈసినిమాలో విలన్స్ కు పెట్టి సమాజానికి తప్పుడు అవగాహన కల్పించడాన్ని తీవ్రంగా వ్యతిరేకి స్తున్నామన్నారు. కారల్ మార్క్స్ ప్రపంచానికి కమ్యూనిజాన్ని పరిచయం చేసిన వ్యక్తి అని, శ్రామిక వర్గ సిద్ధాంతం "దాస్ కాపిటల్" రచించి ప్రపంచవ్యాప్తంగా శ్రామిక వర్గాన్ని విముక్తి చేయడానికి తన జీవితాన్ని ధారపోశాడన్నారు. అదే విధంగా కామ్రేడ్ లెనిన్ మార్క్సిజంతో రష్యా దేశంలో విప్లవాన్ని విజయవంతం చేశాడన్నారు. దోపిడీ, పీడన, అణచివేత లేని సోషలిస్టు సమాజాన్ని ఏర్పరిచాడన్నారు. అలాంటి మహానేతల పేర్లను గుంటూరుకారం సినిమాలో విలన్స్ కు పెట్టడం తీవ్రమైన అభ్యంతరకరం అన్నారు. సినిమాలో అసభ్యకరంగా రాసిన మడతకుర్చీ బూతు పాటను పిడిఎస్యు తీవ్రంగా వ్యతిరేకి స్తోందన్నారు డైరెక్టర్ త్రివిక్రమ్, హీరో మహేష్ బాబు చేసిన ఈ ఘోరమైన తప్పిదానికి బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పి వీటిని తొలగించాలని రాజేశ్వర్ డిమాండ్ చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
17-01-2024



# ఉల్లాసంగా..ఉత్సాహంగా కైట్ ఫెస్టివల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జరుపుకునే పతంగుల పండుగ ఉల్లాసంగా ఉత్సాహంగా కొనసాగింది. తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలను ఇనుమడింపజేసే ఈ పండుగ సందర్భంగా పిల్లల నుంచి పెద్దలంతా ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు. సంక్రాంతి పండుగ అంటేనే గాలి పటాలు ఎగర వేయడం అని అందరికీ ఉత్తేజాన్ని కల్పించే ఒక ప్రత్యేక పండుగగా జరుపు కుంటారు. దీని కోసం పెద్ద ఎత్తున డీజే సౌండ్లు, భారీ పతంగులు, మాంజలు, చరకాలు ఇంకా ఎన్నో రకాల సామాగ్రిని సమ కూర్చు కుంటారు. దీనికి తోడుగా నేటి ఆధునిక యుగంలో ఆధునిక రకాల మాంజాలు, అదేవిధంగా పతంగులు సైతం తయారు చేయబడి మార్కెట్లో విక్రయిస్తున్నారు. ఇదిలా ఉండగా వారి వారి ప్రాంతాలలో డాబాల పైకి ఎక్కి ఎండను సైతం లెక్క చేయకుండా ఈ పతంగులు ఎగురవేయడంలో ఆసక్తిని కనబరుస్తుంటారు. అయితే ఈ పండుగను పంచుకునేందుకు ఇరుగుపొరుగు వారు సైతం వారి స్నేహితులు శ్రేయోభిలాషుల వద్ద వచ్చి ఈ పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగరవేయడంలో భాగస్వాములు కావడం విశేషం. ఇక ఓకే పతంగులను ఇతరులు పెనవేసి దానిని తెంచేసి పోటీలో మరింత ఉత్సాహాన్ని కన బరుస్తుంటారు. ఈ నేపథ్యంలోనే ప్రత్యర్థుల గాలి పటాలను కట్ చేయడంతో అరుపులు కేరింతలతో సంబరాలు జరుపుకోవడం ఆన వాయితీగా వస్తున్న ఆచారం. ఈ పండుగ కేవలం ఒక్కరోజే కాకుండా నేటి రోజుల్లో వారం రోజులపాటు ఈ పండుగ జరుపు కోవడం విశేషం.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి కబడ్డీ పోటిల్లో విజేత ఉప్పలచెల్కా

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



సంక్రాంతి సందర్భంగా నాగులవంచ గ్రామంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి చేగువేరా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటిల్లో మొదటి బహుమతి (16వేల రూపాయలు, ఎంపీటీసీ -2 మునుకుంట్ల నాగరత్నం సుబ్బారావు ) ఉప్పలచెల్కా (కొణిజర్ల మండలం ), రెండో బహుమతి (12,500₹ బహుమతి ప్రధాత ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి దేవకి వాసుదేవరావు) చెర్వుమాధారం ( నేలకొండపల్లి మండలం ) జట్లు కైవసం చేసుకున్నాయి. 3 వ బహుమతి గ్రామ సర్పంచ్ అలిశ్యం నాగమణి, మద్దినేని వెంకటేశ్వర్లు 10 వేల రూపాయలు, 4 వ బహుమతి వంకాయపాటి లచ్చయ్య 8వేల రూపాయలు ప్రైజ్ మనీ అందించారు. ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల క్రీడా మైదానంలో విజేతలైన క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేశారు.

# సంక్షేమ ఫలాలతో ఆర్థిక ప్రగతి కనిపించాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

ప్రభుత్వం నిరుపేదల ఆర్థిక ప్రగతిని పెంచేందుకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.మంగళవారం ఐ.డి.వో.సి లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో విద్య పటిష్టతకు కృషి చేస్తున్న పలు సంక్షేమ శాఖల పనితీరును లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్‌తో కలిసి అధికారులతో సంక్షేమ శాఖల అమలుతీరును సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వెనుకబడిన తరగతులు,షెడ్యూల్ కులాలు, మైనారిటీ,గిరిజన సంక్షేమం,గురుకులలు,ఐ.టి.ఐ.,కేంద్రీయ విద్యాలయ లలో అమలు పరుస్తున్న విద్యా ప్రగతిని,మౌలిక వసతుల కల్పనను అధికారులను అడిగి తెలుసు కున్నారు. విద్యా ప్రగతిని పెంచేందుకు పాఠశాలల్లో సౌకర్యాలపై దృష్టి పెట్టాలన్నారు.నాణ్య మైన భోజనం అందించా లన్నారు.ఉత్తమ ఫలితాలకు ప్రణాళిక రూపొందించుకోవాలని అవసరమైన చోట శిక్షకులను ఏర్పాటు చేసుకోవాలన్నారు.జిల్లా ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు పాఠశాలల్లో,వసతి గృహాలను సందర్శించి తనిఖీ చేయాలన్నారు.నిధులను సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు తెలియజేశారు.ఈ సమావేశంలో ఎస్సీ సంక్షేమం,డిఆర్‌డిఓ సన్యాసయ్య,గిరిజన సంక్షేమం డిడి ఎర్రయ్య, బీసీ సంక్షేమం నరసింహ స్వామి, మైనార్టీ సంక్షేమం శ్రీని వాస్, ఐటిఐ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ ముఖేష్ కుమార్,గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ శ్రీని వాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి బాలరాజు,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# 22న ఇంటింటా దీపావళి అయోధ్య పండుగ జరుపుకోవాలి

**500 సంవత్సరాల నుంచి నిరీక్షిస్తున్న కోరిక నెరవేరునుంది**

**ఖిల్ల రామాలయంలో పూజా కార్యక్రమాలు**

**1500 మంది మహిళలతో శంభుని గుడి చుట్టూ దీపారాధన**

**అన్ని పార్టీలను ఆహ్వానిస్తున్నాం, జైశ్రీరామ్ నినాదాలతో నగరం మారుమోగాలి**

**అర్బన్ ఎమ్మెల్యే, శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ కో కన్వీనర్ ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఈనెల 22న ఇంటింటా దీపావళి అయోధ్య పండుగ జరుపుకోవాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే, శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ కో కన్వీనర్ ధన్పాల్ సూర్యనారాయణ గుప్త పిలుపునిచ్చారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఈ నెల 18వ తేదీన ఖిల్లా రామాలయంలో శుద్ధి కార్యక్రమం చేయబడుతుందన్నారు. 20న నగరం లోని అన్ని పురాతన ఆలయాల్లో శుద్ధి కార్యక్రమం ఉంటుందన్నారు. అదేవిధంగా 22 వ తేదీన ఉదయం 6 గంటల నుంచి ఖిల్లా రామాలయంలో పూజ కార్యక్రమాలు ప్రారంభవుతాయన్నారు. ఇందులో భాగంగా రాములవారికి అభిషేకం, హెూమం, సీతారాముల కళ్యాణం, అన్నదానం కార్యక్రమం ఉంటుందన్నారు. అక్కడే అయోధ్య రామ మందిర నుంచి ప్రసారం అయ్యే పునః ప్రతిష్ఠ కార్యక్రమం వీక్షించడం జరుగుతుందని ఆయన వివరించారు. అదే విదంగా అదే రోజు సాయంకాలం శంబుని గుడి చుట్టూ 1500 మంది మహిళా సోదరి మణులతో దీపారాధన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళా సోదరీమణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయగలరని ఆయన కోరారు. 500 సంవత్సరాల నుంచి ఎంతో నిరీక్షస్తున్న 22వ తేదీన మన కోరిక నెరవేరుతుందని, అందువలన మనం అర్బన్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పూజ కార్యక్రమాలు నిర్వహించాలని నగర ప్రజలకు కోరారు. ప్రతి సంవత్సరం దీపావళి పండుగ రోజు జరుపుకునే విధంగా ప్రతి ఇంట్లో దీపావళి ఎలా జరుపుకుంటామో అదే విదంగా ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించి అయోధ్య రాముల వారిని తరిద్దాం అన్నారు. ఈ మహోతరమైన కార్యక్రమాలకు ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నామని, అన్ని పార్టీల నాయకులు, కుల సంఘాల, ఇందూరు ప్రజలకు స్వాగత్తిస్తున్నామని తెలిపారు. మనమందరం కలసి కట్టుగా ఇందూరు నాగరాన్ని కాషాయమయం చేయాలనీ అన్నారు. జై శ్రీ రామ్ నినాదాలతో నగరం మారుమోగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, మాస్టర్ శంకర్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు శివ ప్రసాద్, నారాయణ యాదవ్, బద్దం కిషన్, గిరిబాబు, రోషన్ లాల్ బోర, పుట్ట వీరేందర్, మఠం పవన్, చింతకాయల రాజు, చిరంజీవి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# తమ్మినేని కి గుండెపోటు

**హైదరాబాదు తరలింపు**

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కి గుండెపోటు రావడంతో ప్రాథమిక చికత్స అనఉ తరం హైదరాబాదులోని గచ్చిబౌలి ఏఐజి ఆసుపత్రి కి త్వర్లించ్చారు. ప్రస్తుతం ఐసియు లో చికిత్స పొందుతున్నారు. వివిధ రకాల పరీక్షలు చేశారు. డాక్టర్లు పర్య వేక్షిస్తున్నారు.తమ్మినేని ఆరోగ్యం గురించి ఆందోళన చెందనవసరం లేదు. పార్టీ కార్యకర్తలు ఆసుపత్రికి రావద్దని డాక్టర్లు సూచిస్తున్నారు.


# హిట్ ఆండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలి

**ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గోదాం రోడ్ ఆటో ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య తమ సంపూర్ణ సంఘీభావాన్ని తెలియజేసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మోటార్ వెహికల్ చట్టం 2019లో సవరణలు చేస్తూ కార్మికుల మరణ శాసనాన్ని రాస్తుందని ఆ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాల్సిందిగా ఏఐటీయూసీగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ట్రాన్స్పోర్ట్ రంగంలో పనిచేసే కార్మికులు లేదా ఓనర్లు ప్రభుత్వంపై ఆధారపడకుండా ప్రైవేటు ఫైనాన్స్ ల దగ్గర లేదా బ్యాంకర్ల దగ్గర అధిక వడ్డీలకు అప్పులు చేసి తమ కుటుంబాలను పోషించుకోవడం కోసం ప్రజా రవాణా ద్వారా ప్రజలకు నిత్యం సేవ చేస్తూ బతుకుతుంటే కేంద్ర ప్రభుత్వం మూలిగే నక్క పై తాటికాయబడ్డ చందంగా మోటార్ వెహికల్ చట్టంలో సవరణలు చేసి హిట్ అండ్ రన్ చట్టాన్ని తీసుకురావడం ద్వారా రవాణా అంగంలో డ్రైవర్లుగా పనిచేస్తున్న వారిని ప్రైవేటు వ్యక్తుల నుంచి అధిక వడ్డీలకు అప్పులు చేసి ఆటోలు కొనుక్కున్న ఓనర్లను వాటికి దూరం చేయడం అవుతుందన్నారు. ఎవరు కూడా కావాలని ప్రమాదం జరగాలని కోరుకోరని, ఈ ప్రభుత్వ విధానాల వల్ల సరైన రోడ్లు లేక ప్రభుత్వం విధించే అధిక పెనాల్టీలు అధిక వడ్డీలు భరించలేని కార్మికులు అనివార్య కారణాలవల్ల ఏదైనా తప్పిదం జరిగితే వారికి పది సంవత్సరాల జైలు శిక్ష , 7 లక్షల రూపాయల జరిమానా విధించడంతోపాటు అతని లైసెన్సును రద్దుచేసి ఆ వృత్తికి దూరము చేసే చట్టాన్ని ఉపసంహరించుకోకపోతే రాబోయే కాలంలో ట్రాన్స్పోర్ట్ కార్మికుల ఆవేశానికి ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పై చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి. హనుమాన్లు, ముత్యాలు, యూనియన్ అధ్యక్షుడు మోహిన్, నాయకులు కైసర్, అక్రమ్, లక్ష్మీనారాయణ, చంద్రకాంత్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి పోచంపాడు గురుకుల పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం



టైమ్స్ ఆఫ్ వార్త- బిచ్కుంద.

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన చించెల్లి అశోక్ కుమార్తె గంగోత్రికి,పోచంపాడు గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులు ఇరవై ఐదు వేల రూపాయల స్కాలర్షిప్ అందచేశారు.గురుకుల పాఠశాలలో ఐదో తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యనభ్యసించి చక్కని ప్రతిభ కనబరిచి ప్రస్తుతం నారాయణమ్మ ఇంజనీరింగ్ కళాశాల లో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నందున గంగోత్రి కి పోచంపాడు గురుకుల పాఠశాల పదవతరగతి 1994 బ్యాచ్ పూర్వ విద్యార్థులందరి సహకారంతో ఈ స్కాలర్షిప్ అందజేసినట్లు పోచంపాడు గురుకుల పూర్వ విద్యార్థుల ప్రతినిధి రచ్చ శివకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గురుకుల పూర్వ విద్యార్థులు రచ్చ శివకాంత్, దుర్గాప్రసాద్, అశోక్, హన్మంతరావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం....

**ఆనందభాష్పాలతో ఒకరికొకరు ఆత్మీయ పలకరింపు...**



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ నియోజకవర్గం సాలూర మండల కేంద్రంలోని ప్రజ్ఞ శ్రీ పాఠశాలలో 2007 - 2008 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమానికి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకుని, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.గడిచిన 16 సంవత్సరాల జీవిత అనుభవాలను గుర్తు చేసుకుని ఆనందాన్ని పంచుకున్నారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ డబ్బుతో విలువలను కొలిచే ప్రస్తుత రోజుల్లో మానవత విలువలను కోల్పోతున్నారని అన్నారు. మనం ఎవరు ఏ వృత్తిలో ఉన్నా కుటుంబాన్ని, సమాజాన్ని, ప్రకృతిని, కళలను రెండు కళ్ళుగా భావించినప్పుడే అది మన సామాజిక బాధ్యత కాగలదని అన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందానికి విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

# అఖండ హరినామ సప్తహాలో మాజీ ఎమ్మెల్యే హనుమంతు సిందే




టైమ్స్ ఆఫ్ వార్త- బిచ్కుంద.

బిచ్కుంద మండల కేంద్రంలో మల్కాపూర్ హనుమాన్ మందిరంలో అఖండ హరినామ సప్తాహ లో జుక్కల్ మాజీ శాసన సభ్యులు హనుమంత్ సిందే పాల్గొని హరినామ సంకీర్తన చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అశోక్ పటేల్,వెంకట్రావు దేశాయ్, మల్లికార్జున్ పటేల్,సర్పంచ్ మారుతి,పెరుగు కిష్టారెడ్డి,దర్పల్ హనుమాన్లు,అంతేశ్వర్ గురూజీ, తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి మైనారిటీ నాయకులకు శ్రీరామ మందిర ప్రారంభోత్సవానికి ఆహ్వానం



శంకర్‌పల్లి: జనవరి 16

కులమతాలకతీతంగా సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ ప్రతి ఒక్కరు ఈనెల 22న అయోధ్యలోని శ్రీరామ మందిరం ప్రారంభోత్సవ వేడుకల్లో భాగస్వాములు కావాలని శంకర్‌పల్లి మండలం మహాలింగాపురం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు నందు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని పలు మైనారిటీ నాయకుల ఇంటి వద్దకు వెళ్లి వారికి శ్రీరామ మందిర ఆహ్వాన కరపత్రాలు అందజేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు మహమ్మద్ మజీద్, ఖురేషి ఉన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్టు....

**38వేల నాలుగువందల రూపాయలు నగదు స్వాధీనం...**



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం పెద్ద మావంది గ్రామంలో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు సోమవారం టాస్క్ ఫోర్స్ ఏసీపీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో దాడులు చేసి 6గురు పేకాట రాయుళ్లను పట్టుకుని వారి దగ్గర నుండి 20,000రూపాయలను స్వాధీనం చేసుకుని రూరల్ రాణాలో అప్పజెప్పడం జరిగిందని బోధన్ రూరల్ ఎస్ఐ నాగ్ నాథ్ తెలిపారు. పెద్ద మావంది, భవానిపేట్, సాలంపాడ్,ఉట్ పల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని అందిన సమాచారం మేరకు దాడులు చేసి 16మందిని పట్టుకున్నామని, మిగతా వారు తప్పించుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. వీరి దగ్గర నుండి 18వేల నాలుగు వంద రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
17-01-2024


# కెసిఆర్ సిఎం కాకపోవడంపై ప్రజలు జీర్ణించుకోవడం లేదు

## పదవులు వస్తాయి.. పోతాయి

**ఎంతమంచిగా పనిచేశామన్నదే ముఖ్యం**

**సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో కెటిఆర్**



**సిరిసిల్ల,జనవరి16:** పదవులు వస్తాయి, పోతాయి, పదవిలో ఉన్నప్పుడు ఎంత మంచిగా పనిచేశారన్నదే ముఖ్యమంటూ ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. 2014 నుంచి మన రాష్ట్రానికి 82 అవార్డులు వచ్చాయనీ.. అవార్డులు వచ్చినందుకు గర్వపడుతున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. పదవిలో ఉన్నప్పుడు అన్ని విధాలా మంచిగా పనిచేశారు కాబట్టే, ప్రజలు కెసిఆర్ ముఖ్యమంత్రి కాలేదన్నది జీర్ణించుకోలేక పోతున్నారంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించిన కేటీఆర్.. స్థానిక బీఆర్ ఎస్ నేతలు,కార్యకర్తలను కలిశారు. సిరిసిల్లలో నిర్వహించిన సర్పంచ్‌ల ఆత్మీయ సత్కారం కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమన్నారు. సర్పంచ్ లు చాలా కష్టపడి పని చేసి ఓడిఎఫ్ ప్లస్ గా రాష్ట్రంగా మార్చినందుకు సలాం చేస్తున్నానన్నారు. పెండింగ్ బిల్లుల సమస్యపై సర్పంచ్‌ల తరుపున ప్రభుత్వంతో మాట్లాడడానికి తాము సిద్దంగా ఉన్నామని అన్నారు. పవర్‌లూమ్ వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూనే కాంగ్రెస్ సర్కార్ మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కేటీఆర్ సూచించారు. తెలంగాణ దళం.. తెలంగాణ గళం.. బీఆర్ఎస్ ఎప్పుడూ ప్రజల పక్షమేనన్నారు కేటీఆర్. బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులను సహించే ప్రసక్తే లేదన్నారు. ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా గంట్రావుపల్లిలో మాజీ జవాన్, బీఆర్ఎస్ కార్యకర్త మల్లేష్ హత్యను తీవ్రంగా ఖండించారు. అంతేకాదు గత ఆదివారం మల్లేష్ ఇంటికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించారు మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ సీనియర్‌నేత మల్లు రవి. వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్యను..రాజకీయ హత్యగా చూపే ప్రయత్నం చేస్తున్నారనీ.. ఆరోపించారు. కాగా.. మల్లేష్ హత్య ఘటనపై బీఆర్ఎస్ నేతలు డీజీపీకి ఫిర్యాదు చేశారు. మొన్న నాగర్ కర్నూల్ జిల్లా.. తాజాగా సిరిసిల్లలో కేటీఆర్ పర్యటనతో క్షేత్ర స్థాయిలో కార్యకర్తలకు భరోసాను ఇస్తూ.. లోకసభ ఎన్నికలకు క్యాడర్‌ను సంసిద్ధం చేసేలా బీఆర్ఆర్ ప్రణాళికలకు పదనుపెడుతోంది.

## కార్యకర్త కంఠం పై కత్తి..

**నాయకుల ఇంట్లో బిర్యానీ దావత్...**

**అసెంబ్లీ ఎలక్షన్ కతం నాయకుడు సేఫ్ వెనుకున్న బలగం పరేషాన్...**

**పరేషాన్ లో ఉన్న కార్యకర్తలకు కనీసం ఉదార్చలేని నాయకులు....**

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

గడిచిన 2023 అసెంబ్లీ ఎన్నికల్ల తరువాత నాయకులు నియోజకవర్గం లో వాళ్ళకోసం పగలు రాత్రి కష్టపడిన కార్యకర్తలను అసలుకే పట్టించుకోవడం లేదట. అంతేకదా మరి ఎన్నికల్లో కార్యకర్తలనైన,సామాన్య ప్రజలానైనా వాడుకోవడం నాయకులకు కోతేమీకాదు.నేటి రాజకీయం ఓ బిజినెస్ ఇలా అప్పుడున రాజకీయాలకు ఇప్పుడు జరుగుతున్న రాజకీయాలకు చాలా తేడా ఉంది.ఇప్పుడు జరుగుతున్న రాజకీయం ఓ పెద్ద వ్యాపారం ముందస్తుగానే ఎంత ఖర్చు పెట్టాలి,ఎలా ప్రజలకు మాయ మాటలు చెప్పాలి ఎలా ప్రజలను ఎప్రిపపలు చేసి నటన చేయాలి, మతాల పేరిట రెచ్చగొడితే ఎన్ని ఓట్లు పడుతాయి అనేది కొందరు రాజకీయ నాయకులకు వెన్నెతో పెట్టిన విద్య. కార్యకర్తలు పాపం మా నాయకుడు అది, ఇది అనుకుంటు తమ నాయకుని కోసం పని చేసి తోటి మిత్రులకు శత్రువులయ్యారు.కార్యకర్తలు సముద్రం లో మునిగే స్థాయికి వచ్చిన మాకేంటి ఎన్నికలు అయిపోయినయి కదా మరల ఎన్నికలు వచ్చినప్పుడు మాయమాటలు చెప్తే చాలు అన్నట్టు నాయకులు కార్యకర్తలను పట్టించుకోవడం లేదు.ఓ కార్యకర్త నువుందుకయ్యా జుట నాయకుడి కోసం ప్రాణాల దాకా తీసుకొని నీ కుటుంబాన్ని రోడ్డు పాలు చేస్తున్నావు. నీ నాయకుడు ఒడి పోతే నీకు బాధ ఉంటాది కాని నీకు ఆపద వస్తే మీ నాయకుడికి చీమ కుట్టినట్టు కూడా ఉండదు..జాగో కార్యకర్త జుట నాయకుల దోస్థి చోడో.అని సూచిస్తున్నారు.

## తమ్మినేనికి తీవ్ర అస్వస్థత

(మొదటి పేజీ తరువాయి)..

పలువురు రాష్ట్ర కమిటీ సభ్యులు ఆస్పత్రికి చేరుకొని పరిస్థితులను సమీక్షిస్తున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులను కలిసిన వారిలో ఎస్.వీరయ్య, జి.నాగయ్య, చుక్కరాములు, టి. సాగర్, పాలడుగు భాస్కర్, డిజి నరసింహారావు, పి.ప్రభాకర్, జాన్ వెస్లీ, ఎండీ అబ్బాస్, భూపాల్, తదితరులు ఉన్నారు. అదేవిధంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు కూడా తమ్మినేనిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లతో మాట్లాడారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆస్పత్రిలో తమ్మినేని ఆరోగ్య పరిస్థితిని గురించి డాక్టర్లతో సంప్రదించి వైద్యాన్ని అందించడానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, డీజీ నరసింహారావు, పి.ప్రభాకర్ అందుబాటులో ఉంటూ కో ఆర్డినేట్ చేస్తున్నారు. పార్టీ కార్యకర్తలు ఎవరూ ఆస్పత్రికి రావొద్దని, అధైర్యపడొద్దని పార్టీ నేతలు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ఐసీయూలో ఉన్నందున ఆస్పత్రికి ఎవరూ రావొద్దని డాక్టర్లు తెలియజేశారు.

## నగరంలో ట్రాఫిక్ చక్కదిద్దండి

**పోలీస్ అధికారులకు డిజిపి సూచన**

**హైదరాబాద్,జనవరి16:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ట్రాఫిక్ పరిస్థితిపై తెలంగాణ డీజీపీ రవిగుప్తా మంగళవారం సీనియర్ పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. విజిబుల్ పోలీసింగ్ ను అమలు చేయడం, ట్రాఫిక్ సిబ్బందికి ఆధునిక శిక్షణ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. జీహెచ్ఎంసీ పరిధిలో కొత్త స్కైవాక్ లు, ఫ్లై ఓవర్‌ల చుట్టూ ట్రాఫిక్ పరిస్థితులను వివరిస్తూ ట్రాఫిక్ పోలీసు అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డీజీపీకి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీనది ప్రాంతంలో వంతెనల పరిస్థితి, ప్రతిపాదిత ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు, శిక్షణా కేంద్రం ఏర్పాటుపై అధికారులు దృష్టి పెట్టాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీలో పరిధిలో ట్రాఫిక్‌ను మరింత మెరుగుపరచాల్సిన అవసరముందని వెల్లడించారు. ప్రజల నుంచే వచ్చే ఫిర్యాదులకు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## సంక్రాంతి ఉత్సవంలో పాల్గొన్న మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి...



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

సంక్రాంతి పండుగ సందర్భంగా గత రాత్రి బాన్సువాడ నియోజకవర్గంబీర్కూరు మండలం రైతునగర్ లో జరిగిన సంబురాలలో పాల్గొన్న మాజీ మంత్రి, మాజీ శాసన సభాపతి,అసెంబ్లీ సీనియర్ ఎమ్మెల్యే, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి.జన్మభూమి చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో జరిగిన ఈ సంక్రాంతి సంబురాలలో పాల్గొన్న క్రీడాకారులు, కళాకారులకు పోచారం బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం లోప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## సాలురలో ఘనంగా సంక్రాంతి సంబరాలు....

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ నియోజకవర్గం సాలూర మండల కేంద్రంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని సోమవారం బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి తన కుటుంబ సభ్యులతో కలిసి తమ వ్యవసాయ క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంట చేనులో జొన్న కంకులతో గుడిసెను ఏర్పాటు చేసి దానికి బట్టను చుట్టి, అందులో పెట్టిన ఐదు రాళ్ళకు పసుపు కుంకుమలు పూసి పంచ పాండవులను పెట్టి ప్రక్కనే లక్ష్మి గురిగి పెట్టి దీపం వెలిగించి నైవేద్యం పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని సంక్రాంతి పండుగ విశిష్టత గురించి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బుద్దె రాజేశ్వర్ వివరించారు. చేనులో లభించిన పేడ పిడుకలపై చిన్న గురిగిలో పాలు పోసి మంట పెట్టి పాలను పొంగిస్తారని, పాలు పొంగిన అనంతరం కుటుంబ సభ్యులు మొక్కులు మొక్కి ఇంటి నుండి వండుకొచ్చిన పిండి వంటలతో కుటుంబ సభ్యులు, బంధువులు మిత్రులు కలిసి భోజనాలు చేస్తారని ఆయన పేర్కొన్నారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జొన్న గుడిసెను లక్ష్మి గురిగిని గంప గుళ్ళలో పెట్టుకొని ఎవరికీ మాట్లాడకుండా ఇంటికి తీసుకెళ్లి పూజ గదిలో పెట్టి మొక్కుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఆర్ దేశాయ్, బీఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవికిరణ్, సాలూర మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సయ్య, బోధన్ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ షకీల్, సాలూర గ్రామ నాయకులు డిస్కో సాయులు, చందూర్. సాయరెడ్డి, ఖదీర్, లింబుర్ లక్ష్మణ్, సాలెన్ సంజీవ్, చంటి, దత్తు, నర్సిములు, సంగు తదితరులు పాల్గొన్నారు.



## స్పందించిన మండల విద్యాధి కారి శాంత కుమారి

**ఇటుక బట్టీల వద్దకు వెళ్లిన సిఆర్పి అధికారులు....**



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

వలస కార్మికుల పిల్లల చదువు కోసం మండల విద్యాధికారి శాంతకుమారి స్పందించాలని వార్త నిన్న సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన విషయం మనందరికీ తెలిసిందే. దానిపై రుద్రూర్ మండల ఎంఈఓ శాంతకుమారి స్పందించి తమ సిబ్బంది అయినటువంటి సిఆర్పి అధికారులను ఇటుక బట్టిల వద్దకు పంపించి ఎంతమంది పిల్లలు పాఠశాలకు వెళ్తున్నారు మరి ఎంతమంది పిల్లలకు విద్యాభ్యాసం అవసరమని అక్కడికి పంపించడం జరిగింది. సిఆర్పి అధికారులు అయినటువంటి అంబర్ సింగ్, మౌనిక ,ఇటుక బట్టీలో పనిచేస్తున్న వలస కార్మికుల దగ్గరికి వెళ్లి వాళ్ళ పిల్లల గురించి సమాచారం తీసుకోవడం జరిగింది ఎంతమంది పిల్లలు పాఠశాలకు వెళ్తున్నారు ఎంతమంది పిల్లలకు విద్య అవసరమో దాని గురించి తెలుసుకొని ఎంఈఓ కి సమాచారం ఇవ్వడం జరిగింది. తక్షణమే స్పందించిన ఎంఈఓ శాంత కుమారి ని స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు.

## ఎపిపిసి అద్యక్షులు షర్మిలరెడ్డికి శుభాకాంక్షలు



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ సిసి అధ్యక్షురాలిగా నియమితులు అయిన షర్మిల రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కామారెడ్డి జిల్లా ప్రతినిధులు నీలం రమేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా సాయి బాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని గంజ్ రోడ్ లో గల షిరిడీ సాయి బాబా ఆలయ 24వ వార్షికోత్సవ వేడుకలు భక్తి శ్రద్దలతో, వైభవంగా నిర్వహించారు. సోమవారం ఉదయం నుండి మహిళలు, భక్తులు సాయి బాబా ఆలయానికి చేరుకొని ఆలయ ప్రధాన అర్చకులు మనోజ్ వేద మంత్రోచ్చారణల నడుమ అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం సాయి నామా స్మరణతో పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అశోక్ రావు కులకర్ణి, ఆలయ ధర్మకర్తలు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## పర్మిషన్ ముసుగులో అక్రమ దందాలు

**ప్రశ్నిస్తే అధికారులకు యజమానుల చాడీలు...**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గంరుద్రూర్ మండల కేంద్రంలోని సులేమాన్ నగర్ గ్రామంలో రైకూరు శివారులో, కొందాపూర్ గ్రామ లో ఉన్న ఇటుక బట్టీలకు పర్మిషన్ లేదని లేబర్ ఆఫీసర్ తమ కార్యాలయనికి పిలిచారట, చిన్నపిల్లలను సైతం ఇటుక బట్టీల్లో పనిచేస్తున్నరు అనే వార్త రావడంతో సంబంధిత శాఖ అధికారులు ఇటుక బట్టీల యజమానుల పై చర్యలు తీసుకోవడం జరిగింది. అయితే మండల కేంద్రంలోని విలేకరులతో తమకు ఇబ్బందులను కలుగుతున్నాయని ఇటుక బట్టి యజమానులు ఆఫీసర్ ఎదుటనే చెప్పారట,అధికారి ఇచ్చిన సమాధానం వినంగానే ఇటుక బట్టి యజమానుల కాల కింద నుండి భూమి వెళ్లిపోయినట్టు అయిందట. ప్రశ్నించే వారి పైన చాడీలు చెప్పకూడదని మీరు తప్పు చేయకుంటే ఏ విలేకరి కూడా ఎందుకు తప్పుగా వార్తలు రాస్తారని చిన్నపిల్లలను పని చేయించుకుంటూ ఇలాంటి నిందలు వేస్తే ఇంకోసారి కఠిన చర్యలు తప్పవని అదికారి సైతం హెచ్చరించారట. మరి అధికారులు ఇంతగా కాబట్టి యజమానుల పైన చర్యలు తీసుకున్న నియమ నిబంధనలను ఇటుక బట్టి యజ మానులు పాటిస్తారా లేదా కుక్క తోక వంకర అనే విధంగానే ప్రవర్తిస్తారా వేచి చూడాల్సి ఉంది.

## శంకర్‌పల్లిలో ఉత్సాహంగా కైట్ ఫెస్టివల్



శంకర్‌పల్లి: జనవరి 16:

సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యా లయం పక్కన కైట్స్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కైట్ ఫెస్టివల్ జై భవాని యూత్ (నవరాత్రుల ఉత్సవ కమిటీ) ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ లు సాత ప్రవీణ్ కుమార్,దండు సంతోష్‌లు గాలిపటాలు ఎగరవేశారు.వారు మాట్లా డుతూ పండు గలు సోదర భావానికి ఐక్య మత్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని పేర్కొన్నారు.కార్య క్రమంలో పాండురంగారెడ్డి,రఘునందన్‌రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,నరేష్,నవీన్,త్రిశూల్ పాల్గొన్నారు.

## బోధన్ పట్టణంలో మంచి నీటి సరఫరా నిలిపివేత



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో మున్సిపల్ కుళాయి ద్వారా అందించే మంచి నీటి సరఫరాను గురువారం నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ ఖమర్ అహ్మద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మెయిన్ పైప్ లీకేజీ మరమ్మత్తులు చేపడుతున్న దృష్ట్యా సరఫరా కు అంతరాయం ఏర్పడుతుందని ఆయన అన్నారు. ప్రజలు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
17-01-2024
6

## గర్భిణీకి రక్తదానం చేసిన కాచాపూర్ ఆర్మీ జవాన్



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి పట్టణంలోని ప్రయివేట్ ఆసుపత్రిలో కామారెడ్డి మండల కేంద్రానికి చెందిన దీపిక అనే గర్భిణీకి బి పాజిటివ్ రక్తం అవసరం కాగా వారి కుటుంబ సభ్యులు కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులను సంప్రదించారు. భిక్నూర్ మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ జనగామ స్వామికి సమాచారం ఇవ్వగా ఒక్క ఫోన్ కాల్ తో స్పందించి వెంటనే వచ్చి రక్తదానం చేశారు. సకాలంలో స్పందించి రక్తదానం చేసిన స్వామి ని సేవా సమితి నిర్వహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ అభినందించారు. ఈ సందర్భంగా రక్తదాత మాట్లాడుతూ మేము ప్రజలను దేశ సరి హద్దుల్లో కాపుడుటతాము. రక్తం ఇచ్చి కూడా ప్రాణాలను కాపాడుతామని తెలుసుకున్నాము. యువత ఎప్పుడు కూడా రక్తదానంకు ముందుండాలని నాకు ఈ అవకాశం ఇచ్చిన సేవా సమితి నిర్వహకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేష్ పటేల్, బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని పగలగొట్టిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలి

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



ప్రొఫెసర్ జయ శంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. హైదరాబాద్ శేరి లింగం పల్లిలోని ఆల్విన్ కాలనీలో పోలీ సుల ముందే ప్రొఫెసర్ జయ శంకర్ సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిపై కఠిన మైన చర్యలు తీసు కోవాలని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వాన్ని, తెలంగాణ డీజీపీని కామా రెడ్డి మాజీ శాసన సభ్యులు గంప గోవర్ధన్ కోరారు. తెలంగాణ సమాజమంతా ఎంతగానో గౌరవించుకునే ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం ధ్వంసం చేయడం అత్యంత హీనమైన చర్య అని,ఆయన విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.

## జిల్లా యుక్తంగా ఘనంగా సంక్రాంతి సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి పండగ సంబరాలు అంబరాన్ని అంటాయి. పండుగ శోభతో తెలుగు లోగిళ్లు కళక కళలాడుతున్నాయి. సోమవారం సంక్రాంతి పండుగ పర్వదినం కావడంతో ఊరూవాడ తెల్లవారు జామునే తెలుగింటి ఆడపడుచులు వాకిళ్లలో రంగు రంగుల ముగ్గులు వేస్తూ సందడి చేసారు. సంక్రాంతి పండుగను తదితర ప్రాంతాల్లో గంగిరెద్దుల ఆటలు, హరిదాసుల సంకీర్తనలు, కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉదయం నుండి చిన్నారులు సందడి చేయగా హిందూ సంస్కృతి సంప్రదాయాలను నేటితరం పిల్లలకు తెలిసే విధంగా ముగ్గుల రూపంలో వాకిల్లలో అందంగా అలంకరించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో గంగిరెద్దుల హడావిడితో పాటు కళాకారుల ఆటపాటలతో అచ్చం పల్లెటూరి వాతావరణాన్ని ప్రతిబించడంతో పాటు చిన్ననాటి మధుర స్మృతులు గుర్తుకు తెచ్చుకుంటున్నారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆహ్లాదకర వాతావరణలో సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. వేకువ జామునే ఇళ్ల ముందు కల్లాపి జల్లి, రంగుల రంగవల్లులు వేసి గొబ్బెమ్మలు పెట్టారు. జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి శోభ ఉట్టి పడింది. మూడు రోజుల పండుగలో భాగంగా తొలి రోజు భోగభాగ్యాలు తెచ్చే బోగి పండుగను ప్రజలు అట్టహాసంగా జరిపారు. 37 వ వార్డులోని విద్యానగర్ కాలని లో వాకిళ్ల ముందు తీరొక్క రంగుల రంగవల్లులు, గోదాదేవి ముగ్గు తో పాటు గొబ్బెమ్మలు చూపరులను ఎంతగానో ఆకట్టుకోగా మంగళవారము పసుపుబొట్ల సందర్భంగా ఆడపడుచులు బొట్టు పెట్టుకుంటున్న ముగ్గు చిత్రం ఎంతో కూడా ముచ్చటగా కనువిందు చేసింది.


# పండుగకు వెళ్తూ తిరిగిరాని లోకాలకు

**నల్లగొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.**

**పండగ పూట ఇద్దరు యువకులు మృతి చెందడంతో కుర్మపల్లి గ్రామంలో అలుముకున్న విషాదఛాయలు.**

**వృద్ధాప్యంలో తమకు తోడుగా ఉంటాడనుకున్న కొడుకు విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు కన్నీటి పర్వంతం**









(ఫైల్ ఫోటో)



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి

చేతికందివచ్చిన కొడుకు తమ కుటుంబానికి పెద్దదిక్కుగా ఉండి వృద్ధాప్యం లో తమకు అండగా నిలుస్తాడని కొండంత ఆశతో ఉన్న ఆ తల్లిదండ్రుల కల కల్లగానే మిగిలిపోయింది. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు స్నేహితులు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడడంతో విషాదం నెలకొంది. బాధితులు స్థానిక ప్రజల సమాచారం మేరకు నల్లగొండ జిల్లా చింతపల్లి మం డలం అంగడి కుర్మపల్లి గ్రామానికి చెందిన దార్ల అరవింద్ (22) పోలోజు. రాఘవేందర్ (25) దార్ల. ప్రభాకర్(26) మంచి స్నేహితులు. ఈ క్రమంలో సంక్రాంతి పండుగ సందర్భంగా స్నేహితులు ముగ్గురు కారులో ఆదివారం రాత్రి మాల్ వైపు నుండి తమ స్వగ్రామం కుర్మ పల్లికి వెళుతుండగా పోలేపల్లి గేట్ సమీపంలోకి రాగానే చీకటిలో ఎదురుగా వస్తున్న వాహనం లైట్ల ఫోకస్ కారణం గా కారును ప్రక్కకు తప్పించే క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాద ంలో కారు పల్టీ కొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న దార్లఅరవింద్, పోలోజు రఘు ఘటనా స్థలంలోనే మృతి చెందగా దార్ల ప్రభాకర్ తీవ్ర గాయాలపాలై ఆసుపత్రి లో మృత్యువుతో పోరాడుతున్నాడు. సంక్రాంతి పండుగ వేళ ప్రజలందరూ సంతోషంగా పండుగ జరుపుకుంటున్న వేళ అంగడి కుర్మపల్లి గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను స్వగ్రామం కుర్మపల్లిలోని వారి ఇళ్లకు చేర్చడం, వారి ఇద్దరి ఇండ్లు ప్రక్క ప్రక్కనే ఉండడంతో ప్రజలందరూ సంక్రాంతి పండుగను సైతం ప్రక్కన పెట్టి వారి మృతదేహాలను కడసారి చూసేందుకు తరలివచ్చి వారితో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకుంటూ తీవ్ర కన్నీటి పర్వంతమయ్యారు. స్నేహితులైన అరవింద్, రఘు చావులోనూ కలిసి వెళ్లడంతో పండుగ వాతావరణం సైతం విషాదంగా మారింది. ముందు రోజు వర కు తమతో సంతోషంగా మాట్లాడిన ఆ యువకులు నేడు విగత జీవులుగా పడి ఉండడంతో అక్కడివారు తీవ్ర కన్నీటి పర్వంత మయ్యారు. కుర్మపల్లి గ్రామంలో పక్కపక్క ఇళ్లలో నివసించే స్నేహితులిద్దరూ ఆలయాల్లో అలంకరించే మకర తోరణాలు ధ్వజస్తంభాలు దేవుళ్లకు అలంకరణ వస్తువులు రూపొందిస్తూ హస్త కళల ద్వారా వచ్చే డబ్బులను వారి కుటుంబ పోషణకు వినియోగించే వారిని నేడు వారి మరణంతో రెండు కుటుంబాలు రోడ్డు పాలు అయ్యాయంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇద్దరు యువకుల అంతిమయాత్రలో సంక్రాంతి పండుగ రోజు సైతం గ్రామ ప్రజలు స్నేహితులు భారీ సంఖ్యలో పాల్గొని వారితో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసు కోవడం అందరి మనసులను కలచి వేసింది. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు యువకుల కుటుంబాలు నిరుపేద కుటుంబానికి చెందినవి కావడం కోసం మెరుపు.

### ప్రభుత్వం ఆదుకోవాలంటూ నల్లగొండ కలెక్టర్‌కు విజ్ఞప్తి



నిరుపేద కుటుంబానికి చెందిన తనకు తన ఆస్తిపాస్తులు తన కొడుకేనని తన కొడుకు కష్టపడి సంపాదించిన సంపాదనతో కుటుంబ బాధ్యతను నెరవేరుస్తున్నాను. నా కొడుకు రోడ్డు ప్రమాదంలో సంక్రాంతి రోజు దుర్మరణం పాలు కావడం ఇప్పటికి నేను జీర్ణించుకోలేకపోతున్నాను. నల్లగొండ జిల్లా కలెక్టర్ స్పందించి మా కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి న్యాయం చేస్తారని ఆశిస్తున్నాను.

**దార్ల కంచయ్య**

**మృతుడు దార్ల. అరవింద్ తండ్రి ఆవేదన**

## సిని, టివి రంగాలపై ఔత్సాహికులకు ఉచిత శిక్షణ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, తెలుగు టీవీ రచయితల సంఘం సంయుక్త నిర్వహణలో మంచిర్యాల జిల్లా సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో జనవరి 20న ఔత్సాహిక సినీ, టీవీ రచయితల ఉచిత శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మంచిర్యాల జిల్లా సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు కొమ్మెర విశ్వేశ్వర శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి అంతడుపుల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పులేటి నరేష్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ సినీ, టీవీ దర్శకులు నాగబాల సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఈ శిక్షణ శిబిరంలో ప్రముఖ సిని దర్శకుడు వివిఎన్ ఆదిత్య, ప్రముఖ రచయిత తోటపల్లి సాయినాథ్, యువ దర్శకులు దండ నాయక్, స్క్రీన్ ప్లే రచయిత శ్రీశైలం మూర్తి, తదితరులు పాల్గొని శిక్షణ ఇస్తారని తెలిపారు. సినీ, టీవీ రంగంలో రాణించాలనే వారికి మూల కథ, సన్నివేశ ప్రాధాన్యత, పాత్రల రూపకల్పన, ప్రారంభ, ముగింపు సన్ని వేషాలు, 24 శాఖలపై అవగాహన, స్క్రీన్ ప్లే తదితర విషయాలపై అవగాహన కల్పిస్తారని అన్నారు. జిల్లాలోని ఔత్సాహికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాల కోసం కొమ్మెర విశ్వేశ్వర శర్మ, 9440062158, అంతడుపుల నాగరాజు 9440001886, ఉప్పులేటి నరేష్ 9440445927 నెంబర్ లలో సంప్రదించాలని తెలిపారు.

## గురుకుల ప్రవేశానికి గడువు పోడగింపు.

టైమ్స్ అఫ్ వార్త. మెండోరా.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ బీసీ మరియు జనరల్ గురుకులాల్లో ప్రవేశానికి %జ్ స్త్ర ఏెవ్%-2024- దరఖాస్తుకు చివరి తేదీ 20 వరకు పొడిగించడం జరిగిందని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికల) పోచంపాడు ప్రధాన ఆచార్యులు జి సుదర్శన్ ప్రకటనలో తెలిపారు ప్రస్తుతం విద్యా సంవత్సరం 2023బి 24 లో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు ఆధార్ కార్డు. బోనఫైడ్ పాస్ ఫొటో తో సమీప మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు మిగతా వివరాలకు సాంఘిక సంక్షేమ పాఠశాల ప్రిన్సిపల్ పోచంపాడు వారిని సంప్రదించాలని తెలిపినారు

## నేడే ఎన్ టి ఆర్ విగ్రహ ఆవిష్కరణ.

**రానున్న రాష్ట్ర మంత్రి తుమ్మల.**

టైమ్స్ ఆఫ్ వార్త మాక్లూర్.

నేడు ఆంధ్రనగర్ గ్రామంలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ప్రతిష్టాపన,మధ్యాహ్నం 12:00 గంటలకు యున్నందున ఇట్టి కార్యక్రమ ప్రారంభోత్సవానికి రాష్ట్ర మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు రానున్నారని, ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్, పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి వర్యులు మాండవ వెంకటేశ్వర్ రావు రానున్నారని,వీరికి కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, మాక్లూర్ మండల దాస్ నగర్ చౌరస్తా వద్ద ఉదయం 11:00 గంటలకు మంత్రిగారికి ఘనస్వాగతం పలకాలని ఆర్మూర్ కాంగ్రేస్ ఇంచార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు.

## రామప్రతిష్టాపన రోజు కాళీ పూజచేస్తా: మమతా

**కోల్‌కతా,జనవరి16:** ఈనెల 22వ తేదీన కోల్‌కతాలోని కాళీమందిర్‌లో ప్రత్యేక పూజలు చేయనున్నట్లు ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ తెలిపారు. కాళీ మందిర్‌లో పూజలు చేసిన తర్వాత.. అక్కడ నుంచి ఓ భారీ ర్యాలీ తీయనున్నట్లు ఆమె చెప్పారు. హజ్రా నుంచి పార్క్ సర్కస్ మైదానం వరకు సర్వమత ర్యాలీ ఉంటుందని సీఎం మమతా బెనర్జీ తెలిపారు. ఆలయాలు, చర్చిలు, గురుద్వారాలను కవర్ చేస్తూ ఆ ర్యాలీ తీయనున్నట్లు ఆమె వెల్లడించారు.

## సిఎం పర్యటనలో జగిత్యాల వాసి

**పిసిసి ఎన్నారై ఫోరం కన్వీనర్ మంద భీమ్ రెడ్డి**

**చాలాకాలం ఉదయం విలేకరిగా పనిచేసి మంద**

**జగిత్యాల,జనవరి16:** స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమ్మిట్ లో పాల్గొనడానికి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సోమవారం జురిక్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ వారికి స్విట్జర్లాండ్ లోని తెలుగు ప్రవాసులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జగిత్యాలకు చెందిన వలస వ్యవహారల విశ్లేషకులు, టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి ముఖ్యమంత్రిని కలిశారు. స్విట్జర్లాండ్ లోని జెనీవాలో లో ఈనెల 21 నుంచి 25 వరకు జరిగే గ్లోబల్ ఫోరం ఆన్ మైగ్రేషన్ అండ్ డెవలప్మెంట్ (వలసలు, అభివృద్ధి గురించి ప్రపంచ వేదిక) సదస్సులో తాను పాల్గొంటానని మంద భీంరెడ్డి తెలిపారు. ఇకపోతే మందభీమ్ రెడ్డి గతంలో ఉదయం దినపత్రికలో జగిత్యాల నుంచి చాలాకాలం విలేకరిగా పనిచేశారు. స్విట్జర్లాండ్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిసంక్రాంతి విందు కార్యక్రమం ర్దదైంది. చలి తీవ్రత, పొగ మంచు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో విమానాల రాకపోకలకు ఆలస్యమైంది. ఈ క్రమంలో న్యూఢిల్లీ నుంచి ఆదివారం జ్యూరిచ్‌కు బయలుదేరిన విమానం సుమారు ఆరుగంటలు ఆలస్యంగా నడిచింది. దీంతో సీఎం రేవంత్ రెడ్డికి జ్యూరిచ్ నగరంలో తెలుగు ప్రవాసీయులు ఏర్పాటు చేసిన సంక్రాంతి విందు కార్యక్రమం రద్దయ్యింది. అయితే స్విట్జర్లాండ్‌లో నివసిస్తున్న తెలుగు ప్రవాసీయులు, హైద్రాబాద్‌కు చెందిన మదాల అరవింద్ అధ్వర్యంలో సంక్రాంతి విందు భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కానీ ముఖ్యమంత్రి ఆలస్యంగా చేరుకోవడంతో విమానాశ్రయంలోనే సీఎంకు స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలియజేశారు. సమయం తక్కువగా ఉన్న నేపథ్యంలో వెంటనే రేవంత్ రెడ్డి దావోస్ నగరానికి బయలుదేరి వెళ్లారని ప్రవాసీయులు తెలిపారు. ఆ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ప్రపంచ ఆర్థిక ఫోరం అధ్యక్షుడితో భేటీ అయ్యారు. హైదరాబాద్లో నాలుగో పారిశ్రామిక విప్లవ కేంద్రం సీ4ఐఆర్ ఏర్పాటుపై సంయుక్త ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన వారిలో మదాల అరవింద్‌తో పాటు ప్రవాసీ ప్రముఖులు హరీష్ రెడ్డి(నిర్మల్), ఇమ్రాన్ (జగిత్యాల), అభిషేక్ రెడ్డి (సిద్దిపేట), రాహుల్ రెడ్డి కుందవరం(మహబూబ్ నగర్), జాకీర్ మోహమ్మద్ (హైద్రాబాద్), స్విస్ తెలుగు అసోసియేషన్ లీడర్ ఫణి, తెలంగాణ పీసీసీ ఎన్నారై నేత మంద భీం రెడ్డి సహా తదితరులు ఉన్నారు.

## సూర్యనారాయణకు బెయిల్

**ప్రభుత్వ తీరుపై సుప్రీం అసహనం**

**న్యూఢిల్లీ,జనవరి16:** ఏపీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణకు అత్యున్నత న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. జస్టిస్ అభయ్ ఎస్ ఒఖా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ల ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. వాణిజ్య పన్నుల శాఖ ఆదాయానికి గండికొట్టేలా వ్యవహరించారనే ఆరోపణలతో ఏపీజీఈఏ అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణపై ఏపీ ప్రభుత్వం కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ సూర్యనారాయణ హైకోర్టును ఆశ్రయించగా.. ఆయన అభ్యర్థనను హైకోర్టు కొట్టేసింది. దీంతో హైకోర్టు తీర్పును ఆయన సుప్రీంలో సవాలు చేశారు. సెప్టెంబర్ 15న సూర్యనారాయణకు మధ్యంతర బెయిల్ ఇచ్చిన సుప్రీం ధర్మాసనం అదే సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది. విచారణకు సహకరించాలని సూర్యనారాయణను ఆదేశించింది. ఆ తర్వాత రెండుసార్లు విచారణకు వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం నుంచి సరైన స్పందన రాకపోవడంతో ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈనెల 12న విచారణకు వచ్చిన సందర్భంలో తాము 41ఏ కింద నోటీసులు ఇచ్చినట్లు ప్రభుత్వ న్యాయవాది ధర్మాసనానికి తెలిపారు. సూర్యనారాయణను ఎన్నిసార్లు విచారణకు పిలిచారు.. విచారణకు సహకరించారా లేదా.. కేసులో ఏం జరుగుతుందో వివరాలన్నీ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. దీంతో ఈ కేసు ఈరోజు మరోసారి విచారణకు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది నుంచి ధర్మాసనం వివరాలు అడిగింది. సూర్యనారాయణ పలుకుబడి ఉన్న వ్యక్తి అని.. ఉద్యోగులు ఎవరూ ఆయనకు వ్యతిరేకంగా సాక్ష్యం ఇవ్వరు అని, ముందస్తు బెయిల్ ఇస్తే సాక్ష్యాలు తారుమారయ్యే ప్రమాదం ఉందని ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపించారు. ప్రభుత్వ న్యాయవాది తప్పుడు సమాచారం ఇస్తున్నారని సూర్యనారాయణ ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. ఆయన తరఫున సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా వాదనలు వినిపిస్తూ.. సూర్యనారాయణను ఒకసారి విచారణకు పిలిచారని, అది కూడా ఈనెల 14న నోటీసులు ఇచ్చి 15న విచారణకు పిలిచినట్లు ధర్మాసనానికి తెలిపారు.